GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID: sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 16-07-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# చౌటుప్పల్ లో అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

- చౌటుప్పల్‌లో ప్రజా సమస్యలపై మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ధర్నా
- కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యేపై తీవ్ర విమర్శలు...
- వలిగొండ జాతీయ రహదారి పనులు తీవ్ర జాప్యం...
- కాల్వ భూములో అక్రమ నిర్మాణాలు చర్యలు తీసుకోవాలి...
- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

3లో



2లో

# శ్రీరమణ కాలనీలో ప్లాస్టిక్ గోదాంలో భారీ అగ్నిప్రమాదం

షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు.. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు

బాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

# జూలై 18న 5 వేల మంది తో ఛలో హైదరాబాద్ కార్యక్రమం

- పటాన్‌చెరు నియోజకవర్గం నుండి 5 వేల మంది హాజరు కానున్నా యువత
- మోసాలకు చిరునామా కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి సర్కారు
- నిరుద్యోగ డిక్లరేషన్ అమలులో ఘోర వైఫల్యం చెందిన రేవంత్ రెడ్డి
- నిరుద్యోగులు నమ్మించి గొంతు కోసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎస్ఐఆర్ అంశంలో యువ కార్యకర్తలు
- అప్రమత్తంగా ఉండాలి
- యువ కార్యకర్తలకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దిశా నిర్దేశం

6లో




## దేవరకొండలో అక్రమంగా మద్యం విక్రయం.. వైన్స్ లే అడ్డాలుగా వ్యాపారం..

గొంగడి నిద్రలో ఎక్సైజ్.. మాకేం సంబంధం అనే ధోరణి.!?

కూల్ డ్రింక్స్, వాటర్, పల్లీల దుకాణాలే ప్రధాన అడ్డాలు.

వైన్స్ లు మూయగానే దందా షురూ.. క్వాటర్, బీర్లపై పెచ్చు అమ్మకాలు.

వైన్స్ యజమానులు, ఎక్సైజ్ అధికారుల కనుసైగలోనే నడుస్తుందా..!?

అర్ధరాత్రుల్లు సైతం ఆగని చీకటి దందా..

అడ్డగోలు రేట్లతో మెండైన సంపాదన.

2లో

నల్లగొండ నిఘా ప్రతినిధి, (క్రైమ్ మిర్రర్):

నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో, అక్రమ మద్యం విక్రయాలు రోజు రోజుకు విచ్చలవిడిగా సాగుతున్నాయి. ప్రభుత్వం మద్యం అమ్మకాలను క్రమబద్ధీకరించేందుకు వైన్స్‌లకు టైమింగ్స్ పెట్టినా, దేవరకొండ పట్టణంలో మాత్రం ఆ నిబంధనలు గాలికొదిలేశారు. వైన్స్ యజమానులు, స్థానిక ఎక్సైజ్ అధికారుల కుమ్మక్కుతో ఈ అక్రమ దందా బహిరంగంగానే నడుస్తోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.!?

### వైన్స్ లే అడ్డాగా.. కూల్ డ్రింక్స్ షాపుల్లో లిక్కర్ సేల్

దేవరకొండ పట్టణంలోని ప్రధాన వైన్స్‌ల పక్కనే ఉన్న కూల్ డ్రింక్స్, వాటర్ బాటిళ్లు, పల్లీలు అమ్మే దుకాణాలే ఇప్పుడు అక్రమ మద్యం అడ్డాలుగా మారాయి. రాత్రి 10 గంటలకు వైన్స్ మూసేయగానే ఈ దుకాణాల్లో దందా మొదలవుతుంది. పైకి కూల్ డ్రింక్స్ అమ్ముతున్నట్లు నటిస్తూ, క్వార్టర్, బీర్లను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఒక క్వార్టర్ పై 60 రూపాయలు, బీర్ పై 40 నుంచి 50 రూపాయల వరకు ఎక్స్‌ట్రా పైకం వసూలు చేస్తున్నారు. యువత, రోజు వారి కూలీలు రాత్రుళ్లు కూడా, ఈ షాపుల చుట్టూ గుమిగూడుతున్నారు. ఇదంతా బహిరంగ రహస్యమే అయినా అధికారులు పట్టించుకోవడం లేదని, ఇదేదో తేడాగా ఉందేంటి అంటున్నారు స్థానికులు..!?

# శ్రీరమణ కాలనీలో ప్లాస్టిక్ గోదాంలో భారీ అగ్నిప్రమాదం





**షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు.. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు**

**బాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి,ఎల్బీనగర్ జులై 15:** హస్తినాపురం డివిజన్ పరిధిలోని శ్రీరమణ కాలనీలో ఇండ్ల మధ్య ఉన్న ప్లాస్టిక్ గోదాంలో మంగళవారం అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు ప్రాథమికంగా గుర్తించారు. సమాచారం అందుకున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. అగ్నిప్రమాదంలో గోదాం పక్కనే ఉన్న నూతన ఇంటిలోని ఫర్నిచర్‌తో పాటు గృహోపకరణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఆ ఇంటిని కూడా ఎమ్మెల్యే పరిశీలించి బాధితులను పరామర్శించారు. ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరటనిచ్చింది. నివాస ప్రాంతాల మధ్య ఇలాంటి గోదాములు ఏర్పాటు కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. గోదాముల ఏర్పాటును నిరోధించడంలో స్థానికుల సహకారం కూడా అవసరమని పేర్కొన్నారు. అగ్నిప్రమాదంలో నష్టపోయిన వారికి కలెక్టర్, రెవెన్యూ అధికారులతో మాట్లాడి తగిన నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఆందోజు సత్యంచారి, శ్రీనివాస్ నాయక్, గోపి మధు, భీమ్ నాయక్, నాగిరెడ్డి, సాయి యాదవ్, బిక్షపతి, విష్ణు, కింగ్ మధు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీ కంపెనీ భవనం పైనుంచి దూకి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య

శేరిలింగంపల్లి, జూలై 15: గచ్చిబౌలి ఐటీ కారిడార్ పరిధిలో మంగళవారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఏండ్లుగా బెంగళూరులో ఉద్యోగం చేసి రెండు నెలల క్రితమే నగరంలోని ఐటీ కంపెనీలో చేరిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి తాను పనిచేస్తున్న ఐటీ కంపెనీ భవనం పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. రాయదుర్గం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు జిల్లాకు చెందిన తిరువీది వి.అవినాశ్(40)కు జ్యోతితో 2018లో వివాహమైంది. వివాహ అనంతరం భార్యాభర్తలు ఉద్యోగ రీత్యా బెంగళూరులో ఉండగా ఇద్దరు కుమారులు జన్మించారు. అయితే అవినాశ్ ఉద్యోగం హైదరాబాద్‌కు మారడంతో రెండు నెలల క్రితమే నగరానికి వచ్చి కూకట్‌పల్లిలో నివాసముంటున్నారు. అవినాశ్ నాలెడ్జ్ సిటీలోని క్వాల్‌కామ్ భవనంలోని హెచ్‌సీఎల్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. కాగా మంగళవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో తాను ఇంటికి వస్తున్నట్లు భార్య జ్యోతికి మెసేజ్ చేసిన అవినాశ్ అనంతరం అందుబాటులో లేకుండా పోయాడు. అవినాశ్ వద్ద రెండు ఫోన్లు ఉండగా, ఓ ఫోన్ స్విచ్ఛాఫ్ రావడం, మరో ఫోన్ ఎంతకూ లిఫ్ట్ చేయకపోవడంతో అతడి భార్య కార్యాలయ మేనేజర్‌కు ఫోన్ చేయగా 6 గంటలకే కంపెనీ నుంచి వెళ్లినట్లు తెలిపాడు. దీంతో జ్యోతి అమీర్‌పేటలో ఉండే తన సోదరుడు అరుణ్‌కుమార్‌కు సమాచారం అందించింది. వెంటనే అతడు రాత్రి 8:30 గంటల సమయంలో క్వాల్‌కామ్ భవనం వద్దకు వెళ్లాడు. అదే సమయంలో భవనం వద్ద ఉద్యోగులు గుమిగూడి ఉండటం, ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పడంతో సంఘటనా స్థలానికి వెళ్లిన అరుణ్‌కుమార్‌కు అవినాశ్ మృతదేహం కనిపించింది. అవినాశ్ 5వ అంతస్తు నుంచి కిందకు దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. ఈ మేరకు ఐటీ కంపెనీ నిర్వాహకులు రాయదుర్గం పోలీసులకు సమాచారం అందించగా, వారు చేరుకుని అవినాశ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్‌కు తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు. కాగా అవినాశ్ ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదని పోలీసులు తెలిపారు.



## దేవరకొండలో అక్రమంగా మద్యం విక్రయం..వైన్స్ లే అడ్డాలుగా వ్యాపారం..

అక్రమ మద్యం అమ్మకాలపై నిఘా పెట్టాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం గాఢ నిద్రలో ఉన్నారు. ఫిర్యాదులు వచ్చినా స్పందించడం లేదని, స్థానికంగా "వైన్స్ యజమానుల కనుసైగలోనే ఈ దందా నడుస్తోందనే" చర్చ జోరుగా సాగుతోంది.!? ప్రతి నెల అధికారులకు ముడుపులు అందుతున్నాయనే ఆరోపణలు కూడా వస్తున్నాయి..!? దీంతోనే అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ దుకాణాలే కాకుండా రాత్రి 12 గంటలు దాటినా, పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో, మద్యం అమ్మకాలు యథేచ్ఛగా సాగుతుండటం గమనార్హం.

**అర్ధరాత్రి సైతం చీకటి దందా.. దేవరకొండ ప్రజ ఆగ్రహం**

వైన్స్ మూసివేసిన తర్వాతే అసలైన వ్యాపారం మొదలవుతుందని స్థానికులు చెబుతున్నారు. అర్ధరాత్రి వరకు సాగే ఈ అక్రమ అమ్మకాలతో, యువత చెడు అలవాట్లకు బానిసవుతున్నారంటున్నారు. అడ్డగోలు రేట్లతో వైన్స్ యజమానులు దండిగా సొమ్ము చేసుకుంటున్నారని, ఈ దందాల వల్ల "ప్రభుత్వం రెవెన్యూ కోల్పోతుందని నిపుణులు అంటున్నారు. ఈ చీకటి దందాల వల్ల తమ పిల్లలు చెడిపోతున్నారని, ఎక్సైజ్ అధికారులు వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలి" అని దేవరకొండ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ అక్రమ దందాపై అధికారులు చర్యలు తీసుకోనున్నారా.. లేక మాకెందుకు అనే నిర్లక్ష్యంతో వదిలేస్తారా అని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు..

## గుడుంబా నిర్మూలనకు పోలీసుల ప్రత్యేక ఆపరేషన్..!!

- అప్పాజిపేటలో పోలీసుల మెరుపు దాడులు
- 5 లీటర్ల గుడుంబా స్వాధీనం, 30 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం
- ప్రత్యేక దాడులు కొనసాగుతాయి : ఎస్సై శశాంక్




**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** అక్రమ గుడుంబా తయారీ, రవాణా, విక్రయాలపై జిల్లా పోలీసు శాఖ ఉక్కుపాదం మోపుతోంది. ప్రత్యేక తనిఖీల్లో భాగంగా భూపాలపల్లి జిల్లా పలిమెల పోలీసు స్టేషన్ పరిధిలోని అప్పాజిపేట గ్రామంలో బుధవారం పోలీసులు మెరుపు దాడులు నిర్వహించి అక్రమ గుడుంబా తయారీ కేంద్రాన్ని గుర్తించారు. పలిమెల ఎస్సై శశాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో ఐదు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. అలాగే గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన ముప్పై లీటర్ల బెల్లం పానకాన్ని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. ఈ ఘటనకు సంబంధించి బాధ్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. అక్రమంగా గుడుంబా తయారీ, నిల్వ, రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గుడుంబా నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. గ్రామాలు, అటవీ ప్రాంతాలు, శివారు ప్రాంతాల్లో ఎక్కడైనా గుడుంబా తయారీ లేదా విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు తెలియజేయాలని కోరారు. ప్రజల సహకారంతో జిల్లాలో అక్రమ గుడుంబా నిర్మూలనను మరింత ముమ్మరం చేస్తామని పోలీసులు స్పష్టం చేశారు.



## గోపగోని సుజాత ఆశయాలను సాధిస్తాం:బూర్గు కృష్ణారెడ్డి

**చౌటుప్పల్, జూలై 15,క్రైమ్ మిర్రర్ :** గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యురాలు గోపగోని సుజాత నాలుగవ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆమె స్మారక స్తూపం వద్ద బుధవారం ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం గోపగోని సుజాత చేసిన సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సంక్షేమం కోసం సిపిఎం పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే చౌటుప్పల్ 17వ వార్డులోని అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు టిఫిన్ బాక్సులు పంపిణీ చేసి, వారి పట్ల తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, చౌటుప్పల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, గోపగోని లక్ష్మణ్ గౌడ్, బత్తుల దాసు, దండా అరుణ్ కుమార్, ఉస్కాగుల రమేష్, బండారు నరసింహ, ఉష్కా గుల శ్రీను, ఆకుల ధర్మయ్య, తూర్పునూరి మల్లేశం, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, బత్తుల రమేష్, ఎండి ఖయ్యూం, బొడ్డు అంజిరెడ్డి, ఎండి కాసిం, వెల్తురు జంగయ్య పాల్గొన్నారు .

## ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలని ఎంపీడీవో ఆదేశాలు

**క్రైమ్ మిర్రర్, శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి మండలంలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం పర్యవేక్షణలో భాగంగా ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్ మంగళవారం టంగుటూరు, ఎల్వర్తి గ్రామపంచాయతీలను సందర్శించారు.

ఈ సందర్భంగా ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియ తుది దశకు చేరుకున్న నేపథ్యంలో ఇంకా నమోదు కాని అర్హులైన ఓటర్ల వివరాలను సేకరించేందుకు ప్రతి బీఎల్‌వో ఉదయం నుంచే ఇంటింటికీ వెళ్లి నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఎలాంటి జాప్యం లేకుండా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ద్వంద్వ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను గుర్తించి, వాటిని నమోదు చేసి తొలగింపునకు సిఫారసు చేయాలని అధికారులకు సూచించారు. ఓటరు జాబితా పూర్తిస్థాయిలో పారదర్శకంగా, ఖచ్చితంగా ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ నాగభూషణం, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.



# చౌటుప్పల్ లో అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

- చౌటుప్పల్‌లో ప్రజా సమస్యలపై మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ధర్నా
- కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యేపై తీవ్ర విమర్శలు...
- వలిగొండ జాతీయ రహదారి పనులు తీవ్ర జాప్యం...
- కాల్వ భూములో అక్రమ నిర్మాణాలు చర్యలు తీసుకోవాలి...
- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

**చౌటుప్పల్, జులై 15,క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి జిల్లా, చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న కట్టడాలపై కఠిన చర్యలు తీసుకోవాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వలిగొండ రోడ్డులో మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి , మునుగోడు నియోజకవర్గ నాయకులతో కలిసి బుధవారం ప్రజా సమస్యల పరిష్కారం కోసం జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనుల్లో జరుగుతున్న జాప్యం, నిర్లక్ష్యం, అక్రమ నిర్మాణాలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వ్యవహార శైలిపై తీవ్ర విమర్శలు చేశారు.

**వలిగొండ జాతీయ రహదారి పనుల్లో తీవ్ర జాప్యం..**

తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో వలిగొండ జాతీయ రహదారి నిర్మాణానికి అనుమతులు తీసుకువచ్చి, పనులు వేగంగా జరిగేలా కృషి చేశానని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నిర్లక్ష్య వైఖరి కారణంగా రహదారి పనులు తీవ్ర జాప్యానికి గురయ్యాయని విమర్శించారు. దీంతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

**మూడు వెంట్లు కాదు -- ఆరు వెంట్లతో కల్వర్టు నిర్మించాలి...**

వలిగొండ రోడ్డులో కాలువపై నిర్మిస్తున్న కల్వర్టులో కేవలం మూడు వెంట్లు మాత్రమే ఏర్పాటు చేయడం ప్రమాదకరమని ఆయన పేర్కొన్నారు. భారీ వర్షాలు లేదా వరదల సమయంలో కాలువ నీరు సరిగా వెళ్లక వెనుక ఉన్న కాలనీలు నీట మునిగే ప్రమాదం ఉందన్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని మూడు వెంట్ల స్థానంలో కనీసం ఆరు వెంట్లు ఏర్పాటు చేసి కల్వర్టు నిర్మించాలని సంబంధిత డీఈలు, అధికారులకు సూచించినట్లు తెలిపారు.

**కాలువ భూమిలో అక్రమ నిర్మాణాలు -- వెంటనే చర్యలు తీసుకోవాలి...**

కాలువకు ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తూ ఒక పుర కౌన్సిలర్ 200 గజాలకు మాత్రమే అనుమతి తీసుకుని, దాదాపు 500 గజాల్లో భారీ అక్రమ భవనం నిర్మిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్ తెలిసినా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దీంతో ప్రజలను తప్పుదోవ పట్టించే పరిస్థితి ఏర్పడిందన్నారు.ప్రజా ప్రతినిధులే ఇలాంటి అక్రమాలకు పాల్పడితే ప్రజల్ని ఎలా రక్షిస్తారని ప్రశ్నించారు. ఈ అక్రమ నిర్మాణంపై బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఒత్తిళ్ల కారణంగానే అక్రమ నిర్మాణాలకు ప్రోత్సాహం లభిస్తోందని ఆరోపించారు. ఎమ్మెల్యే అనుచరులు అక్రమ కట్టడాలు, భూ దోపిడీలు, అవినీతి కార్యకలాపాలకు పాల్పడుతున్నారని తీవ్ర విమర్శలు చేశారు.

**బ్రిడ్జి నిర్మాణంలో ట్రాఫిక్ సమస్యలు -- ప్రమాదాల ముప్పు...**

చౌటుప్పల్‌లో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనుల కారణంగా ట్రాఫిక్ తీవ్రంగా అంతరాయం కలుగుతోందన్నారు. సర్వీస్ రోడ్డుపై భారీ వాహనాలు వెళ్లడంతో ద్విచక్ర వాహనదారులు డ్రైనేజీ పిల్లర్లపై ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో కొన్ని చోట్ల పిల్లర్లు కుంగిపోయి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే తాత్కాలిక భద్రతా చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు.



**మంత్రి పదవిపైనే దృష్టి -- ప్రజా సమస్యలపై కాదు....**

స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి ప్రజల సమస్యల కంటే మంత్రి పదవిపైనే ఆసక్తి ఎక్కువగా ఉందని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. ఎమ్మెల్యేగా నియోజకవర్గానికి చెప్పుకోదగ్గ అభివృద్ధి తీసుకురాలేకపోయారని ఆరోపించారు. ప్రజల కష్టాలు పట్టించుకోకుండా రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్‌కు అధికారాలు లేకుండా కొంతమంది మార్చారని ఆరోపించారు. ప్రజా ప్రతినిధులకు తగిన అధికారాలు ఇవ్వకుండా అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు.

**ప్రజల ప్రయోజనాల కోసం తక్షణ చర్యలు అవసరమని**

ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు స్పందించి వలిగొండ రహదారి, కల్వర్టు, బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, చౌటుప్పల్ అభివృద్ధిని పారదర్శకంగా చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రధాన అనుచరులు షాడో ఎమ్మెల్యేలుగా వ్యవహరిస్తూ అక్రమ వసూళ్లు, అవినీతికి పాల్పడుతున్నారని, అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. ఇటువంటి చర్యల వల్ల చౌటుప్పల్ అభివృద్ధి దెబ్బతింటోందని, వెంటనే సంబంధిత అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

-చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్,

-ట్రాఫిక్ సిఐ నందగిరి వెంకటేష్



**చౌటుప్పల్,జులై 15, క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ ఆదేశాల ప్రకారం ట్రాఫిక్ డీవీస్పి ఎం.ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకు బుధవారం చౌటుప్పల్ ట్రాఫిక్ సిఐ నందగిరి వెంకటేష్ ఆధ్వర్యంలో చిన్న కొండూరు జడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాలలో చౌటుప్పల్ సీఐ జీ మన్మధ కుమార్,ఎస్ఐ యాదగిరి లతో కలిసి విద్యార్థులకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు . ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వల్ల ప్రతిరోజూ అనేక విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని సిఐ జి.మన్మధ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి కారణమవుతుందని తెలిపారు.ముఖ్యంగా ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. నాలుగు చక్రాల వాహనాల్లో ముందు, వెనుక సీట్లలో ప్రయాణించే వారందరూ సీటుబెల్ట్ ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరమని, దీనివల్ల ప్రాణాంతక ప్రమాదాలు సంభవిస్తాయని వివరించారు. వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ ఉపయోగించడం వల్ల ఏకాగ్రత కోల్పోయి ప్రమాదాలు జరుగుతాయని తెలిపారు. ట్రిపుల్ రైడింగ్ చేయడం ప్రమాదకరమని, చట్టవిరుద్ధమని వివరించారు. 18 సంవత్సరాల లోపు మైనర్లు వాహనాలు నడపడం నిషేధమని, తల్లిదండ్రులు కూడా దీనిపై బాధ్యత వహించాల్సి ఉంటుందని సూచించారు. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, తప్పు దిశలో ప్రయాణించడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణాలని వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 112కు సమాచారం ఇవ్వాలని, ప్రమాదంలో గాయపడిన వారికి వీలైనంత త్వరగా సహాయం అందించడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలియజేశారు. విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను స్వయంగా పాటించడంతో పాటు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామ ప్రజలకు కూడా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు. "నియమాలను పాటిద్దాం -- ప్రాణాలను కాపాడుకుందాం" ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన స్నేహితుల సహాయం

కష్టంలో ఆదుకొని 52 వేల విరాళం



**చింతపల్లి(క్రైమ్ మిర్రర్):** మండలంలోని గడియ గౌరారం గ్రామానికి చెందిన, చెట్టిమల్ల కృష్ణం రాజు ఇటీవల అకస్మాత్తుగా మరణించడంతో ఆయన కుటుంబం కుదేలైంది. కుటుంబానికి ఆధారమైన ఇంటి పెద్దను ఒక్కసారిగా కోల్పోవడంతో, కృష్ణం రాజు కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి, ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారు. ఉన్నపళంగా జరిగిన ఈ సంఘటనతో, కుటుంబం ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో పడిపోయింది. మృతుడికి తల్లి, భార్య, ఇద్దరు కూతుళ్లు ఒక కుమారుడు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న కృష్ణం రాజు స్నేహితులు, మానవత్వంతో ముందుకు వచ్చారు. స్నేహితుడి కుటుంబం కష్టాల్లో ఉండడాన్ని చూసి చలించిపోయిన వారందరూ, కలిసి చర్చించి ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించుకున్నారు. మర్రిగూడ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో చదివిన, 2005-2006 పదవ తరగతి బ్యాచ్ కలిసి, 52 వేల రూపాయల విరాళాన్ని సేకరించారు. ఆ సొమ్మును నేరుగా కృష్ణం రాజు కుటుంబ సభ్యులకు అందజేసి వారికి ధైర్యం చెప్పారు. ఈ కష్టకాలంలో తోడుగా ఉంటామని, ఏ అవసరం వచ్చినా అండగా నిలుస్తామని స్నేహితులు మృతుడి కుటుంబానికి భరోసానిచ్చారు. స్నేహానికి, మానవత్వానికి నిదర్శనంగా నిలిచిన, స్నేహబంధాన్ని గ్రామస్తులు అందరు ప్రశంసిస్తున్నారు. కష్టంలో ఉన్నవారిని ఆదుకునేందుకు స్నేహితులు చూపిన చొరవ సమాజానికి ఆదర్శంగా నిలిచిందని పలువురు అభినందించారు. తల్లి పెంటమ్మ, భార్య అలివేలు కృతజ్ఞతలు తెలిపారు. సహాయం అందించిన స్నేహితులలో కొడాల వెంకట్ రెడ్డి, వడ్డె వెంకటేష్, రామకృష్ణ, యాదగిరి ఉన్నారు.

# పదోన్నతిపై వెళ్తున్న డీజీఎం సురేష్‌కుమార్‌కు ఘన సన్మానం




**మందమర్రి, జులై 15 (క్రైమ్ మిర్రర్):** సింగరేణి మందమర్రి ఏరియాలో డీజీఎం (ఈ అండ్ ఎం)గా విధులు నిర్వహించి, పదోన్నతిపై శ్రీరాంపూర్ ఏరియా ఇంజనీర్‌గా వెళ్తున్న ఎస్. సురేష్‌కుమార్‌కు బుధవారం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సురేష్‌కుమార్‌ను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ మందమర్రి ఏరియాలో సురేష్‌కుమార్ అందించిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. అప్పగించిన ప్రతి బాధ్యతను సమర్థవంతంగా, నిబద్ధతతో నిర్వర్తించి తన పనితీరుతో ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. స్నేహపూర్వక, మృదుస్వభావి అయిన సురేష్‌కుమార్ శ్రీరాంపూర్ ఏరియా ఇంజనీర్‌గా కూడా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో జీఎంకు ఎస్వో జి.ఎల్. ప్రసాద్, బెల్లంపల్లి రీజియన్ జీఎం (సేఫ్టీ) రఘుకుమార్, కేకేఓసీపీ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాంబాబు, ఎస్‌కే ఏజెంట్ సంతోష్‌కుమార్, ఏరియా ఈ అండ్ ఎం అధికారి బాలాజీ భగవతిజా, ఏజీఎం (అకౌంట్స్) ఆర్.వి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, డీజీఎం (ఐఈడీ) కె. కిరణ్‌కుమార్, డీజీఎం (సర్వే) ఖుబ్బ దేశాయ్, డీజీఎం (పర్సనల్) సి.హెచ్. అశోక్‌తో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## రజక వృత్తిదారుల సంఘం సమావేశాలు

రజక వృత్తిదారుల కుటుంబ సర్వే కరపత్రాలు ఆవిష్కరణ



**చౌటుప్పల్, జులై 15, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మండలం మున్సిపాలిటీ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం సమావేశాలు ఏర్పాటు చేశారు.స్థానిక చౌటుప్పల మండల మున్సిపాలిటీ రజక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి రజక కుటుంబాల కుల గణన,వారి పని వారి సమస్యలు పూర్తి వివరాలు తెలుసుకోవడానికి రాష్ట్ర రజక సంఘం ఏర్పాటుచేసిన రజక వృత్తి దారుల కుటుంబ సర్వే కరపత్రాలను మండల, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రజక ఉత్తిదారుల సంఘం మండల అధ్యక్షులు భారతరాజు యాదగిరి, ప్రధాన కార్యదర్శి సామకూర యాదయ్య, గౌరవ అధ్యక్షులు కేతరాజు అంజయ్య, అధ్యక్షులు బొల్లారం లక్ష్మీనారాయణ,మండల ఉపాధ్యక్షులు మలిగ నర్సింహ, కొడుకుల పెల్లి సాలయ్య, మండల కోశాధికారి, మండల కార్యదర్శి, కృష్ణ, మండల ఉపాధ్యక్షులు పెదకంటి లింగస్వామి,శివ, బాలకృష్ణ,నాయకులు బాతరాజు వెంకటేశం, చింటూ తదితరులు పాల్గొన్నారు.ం

## క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్‌గా మురళీకృష్ణ బాధ్యతల స్వీకరణ



**రామకృష్ణాపూర్ జూలై 15 (క్రైమ్ మిర్రర్):** క్యాతనపల్లి మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా మురళీకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన కమిషనర్ మారుతి ప్రసాద్ చెన్నూర్‌కు బదిలీ కాగా, అక్కడ విధులు నిర్వహించిన మురళీకృష్ణ బదిలీపై క్యాతనపల్లికి వచ్చారు.బాధ్యతలు స్వీకరించిన నూతన కమిషనర్‌కు అధికారులు, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణ సమగ్ర అభివృద్ధికి, ప్రజా సమస్యల త్వరితగతిన పరిష్కారానికి సిబ్బందితో కలిసి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.

## మైలార్ దేవ్‌పల్లిలో పైప్‌లైన్ లీకేజ్.. వృథాగా పోతున్న మంచినీరు



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్ దేవ్‌పల్లి డివిజన్ శివాజీ విగ్రహం సమీపంలో మంచినీటి పైప్‌లైన్ లీకేజ్ కారణంగా తాగునీరు భారీగా వృథా అవుతోంది. లీకేజీ నీరు మైలార్ దేవ్‌పల్లి బస్‌స్టాప్ వరకు చేరడంతో కాలినడకన వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పైప్‌లైన్ పనుల కోసం తవ్విన గుంతల వల్లే లీకేజీ ఏర్పడిందా అనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. ఇటీవల దుర్గానగర్--దుర్గా హిల్స్ ప్రాంతంలో కూడా కొత్త పైప్‌లైన్‌లకు పూర్తి కనెక్షన్లు ఇవ్వకముందే నీటి సరఫరా ప్రారంభించడంతో నీరు వృథా అయినట్లు స్థానికులు పేర్కొన్నారు. వెంటనే స్పందించి లీకేజీని అరికట్టి నీటి వృథాను నివారించాలని హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డు అధికారులను స్థానికులు కోరుతున్నారు.

# పీఎంజేడీపై అసత్య ప్రచారాలు నమ్మకండి :

**మండల అధ్యక్షుడుపాగర్తి సుధాకర్**



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం :** వివిధ మధ్యమాలలో వస్తున్న పీఎంజేడీపై అసత్య ప్రచారాన్ని నమ్మకండి అని బీజేపీ నేలకొండపలి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ మండల ప్రజలకు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు ఈ సందర్బంగా ఆయన మ్సట్లాడుతూ పీఎంజేడీపై అంటే ప్రధాన్ మంత్రి జన్-ధన్ యోజన దేశంలోని ప్రతి ఒక్కరికీ బ్యాంకింగ్ సేవలు పొదుపు ఖాతాలు అందుబాటులోకి తీసుకురావడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన పథకం అని,ఈ పథకం ద్వారా నీరు పేదలకు బ్యాంక్ ఖాతాలు తెరవవచ్చని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని బ్యాంకింగ్ సేవలకు దూరంగా ఉన్న ప్రతి కుటుంబానికి ప్రాథమిక బ్యాంకింగ్ సేవలు అందించడం.ప్రధాన ప్రయోజనాలని జన్ ధన్ ఖాతాదారులకు రూపే ఎటిఎం కార్డు ఉంటే రూ. 2 లక్షల వరకు ప్రమాద బీమాని అన్నారు.

# రాయి గూడెం లో ప్రీ ప్రైమరీ సెక్షన్ ప్రారంభం

**సర్పంచ్ బోయిన వేణు చేతుల మీదుగా ప్రారంభోత్సవం**

**“ప్రభుత్వ పాఠశాలలను ఆదరించాలి” - సర్పంచ్ పిలుపు**




**క్రైమ్ మిర్రర్ ఖమ్మం:** నేలకొండపల్లి: నేలకొండపల్లి మండలం రాయి గూడెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో కొత్తగా ప్రీ ప్రైమరీ సెక్షన్ ను రాయి గూడెం సర్పంచ్ బోయిన వేణు ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బోయిన వేణు మాట్లాడుతూ, “ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి మేము కృషి చేస్తాము. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నారు. అన్ని రకాల సౌకర్యాలు కూడా కల్పిస్తున్నారు. కాబట్టి ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలనే ఆదరించాలని” తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పి. రాంప్రసాద్, ఎంపీడీవో ఎర్రయ్య, ఎంఈఓ చలపతిరావు, కాంప్లెక్స్ హెచ్.ఎం నరేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. నాగేశ్వరావు, గ్రామ పెద్దలు మరియు పిల్లల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.చిన్నారుల భవిష్యత్తుకు బాటలు వేసే ఈ ప్రీ ప్రైమరీ సెక్షన్ ప్రారంభంతో రాయి గూడెం గ్రామ విద్యార్థులకు మరింత సౌకర్యం కలగనుంది.

# ఎక్మో [ఎకమో] విధానంతో ఊపిరితిత్తుల చికిత్సలో సరికొత్త విప్లవం!

**చివరిదశ ఊపిరితిత్తుల వైఫల్యానికి అత్యంత అధునాతన వైద్యం అందుబాటులోకి**

**యశోద హాస్పిటల్స్ పల్మనాలజిస్ట్ డాక్టర్ తపస్వి కృష్ణ వెల్లడి**




**క్రైమ్ మిర్రర్ ఖమ్మం:** ఖమ్మం : యశోద మెడికల్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ ట్రాన్స్‌ప్లాంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ తపస్వి కృష్ణ కాత్రగడ్డ మాట్లాడుతూ తీవ్రమైన శ్వాసకోశ సమస్యలతో ఊపిరితిత్తులు పూర్తిగా దెబ్బతిని ప్రాణాపాయ స్థితికి చేరుకునే రోగులను కాపాడటంలో ‘ఎక్మో’ ( కృత్రిమ గుండె -ఊపిరితిత్తుల పరికరం) ఒక సంజీవనిలా మారుతోందని తెలిపారు . ఈ అత్యంత సంక్లిష్టమైన వైద్య విధానం (ఎకమో సపోర్ట్ విత్ లంగ్ ట్రాన్స‌ప్లాంటేషన్ )యొక్క విశిష్టతను మరియు మౌలిక సదుపాయాల వివరాలను వెల్లడించారు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లోని రోగులకు అంతర్జాతీయ స్థాయి క్రిటికల్ కేర్ వైద్య సదుపాయాలు ఏ విధంగా అందుబాటులోకి వచ్చాయో వివరించడానికి చివరి దశ ఊపిరితిత్తుల వ్యాధిగ్రస్తుల్లో భరోసా నింపడానికి ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు.ప్రాణం నిలిపే ‘ఎక్మో’(కృత్రిమ శ్వాస వ్యవస్థ) విధానం చివరి దశ ‘ఇంటర్‌స్టీషియల్ లంగ్ డిసీజ్’(ఇల్డ్ )లేదా శ్వాసకోశ వైఫల్యం వల్ల ఊపిరితిత్తులు రక్తానికి ఆక్సిజన్‌ను అందించే సామర్థ్యాన్ని పూర్తిగా కోల్పోయినప్పుడు ఈ ‘వెనో - వీనస్ ఎక్మో’(ఎకమో ) లైఫ్ సపోర్ట్ విధానాన్ని ఉపయోగిస్తామని అన్నారు.ఈ విధానంలో అత్యాధునిక యంత్రం శరీరం వెలుపల ఉంటూ కృత్రిమ ఊపిరితిత్తుల వ్యవస్థలా పనిచేస్తుంది ఇది శరీరం నుండి ఆక్సిజన్ లేని చెడు రక్తాన్ని గ్రహించి దానికి పూర్తి ఆక్సిజన్‌ను అందించి కార్బన్ డయాక్సైడ్‌ను తొలగించి మళ్లీ శరీరంలోకి పంపుతుంది ఊపిరితిత్తుల మార్పిడి అవసరమైన రోగులకు దాత దొరికేవరకు (బ్రిడ్జి టూ ట్రాన్స్‌ప్లంట్ ) ప్రాణాలను నిలిపి ఉంచడానికి ఈ సాంకేతిక విధానం అత్యంత కీలకమైనదని డాక్టర్ తపస్వి వివరించారు . సెకన్ల సమన్వయంతో సాగే అవయవ మార్పిడి ఈ ఎక్మో విధానంలో ఉన్న రోగులకు ఊపిరితిత్తుల మార్పిడి (డబల్ లంగ్ ట్రాన్స్‌ప్లంట్ ) చేయడం వైద్యశాస్త్రంలోనే అత్యంత సంక్లిష్టమైన ప్రక్రియ . రక్తం గడ్డకట్టడం అధిక రక్తస్రావం వంటి తీవ్రమైన సాంకేతిక ప్రమాదాలను అధిగమిస్తూ గుండె - ఊపిరితిత్తుల నిపుణులు అనస్థీషియా వైద్యులు ఐసీయూ నర్సింగ్ బృందం సెకన్ల సమన్వయంతో వ్యవహరించి ఈ సుదీర్ఘ శస్త్రచికిత్స ప్రక్రియను విజయవంతం చేయాల్సి ఉంటుందని ఊపిరితిత్తుల వ్యాధి చివరి దశకు చేరినంత మాత్రాన ఆశలు వదులుకోవాల్సిన అవసరం లేదని ఎక్మో వంటి అధునాతన మౌలిక సదుపాయాలతో కూడిన వైద్య విధానం ద్వారా ప్రాణాలు నిలపడం సాధ్యమేనని స్పష్టం చేశారు.విజయవంతమైన రికవరీ విధానం శస్త్రచికిత్స అనంతరం అందించే ప్రత్యేక అంతర్జాతీయ క్రిటికల్ కేర్ ప్రోటోకాల్స్ ద్వారా రోగులను ఎక్మో యంత్రం మరియు వెంటిలేటర్ల నుండి సురక్షితంగా తొలగించి కొత్త ఊపిరితిత్తులతో స్వయంగా శ్వాస తీసుకునేలా చేస్తామని. ఆ తర్వాత క్రియాశీల శారీరక వ్యాయామాల ప్రక్రియ (రిహాబిలిటేషన్) ద్వారా రోగులు సాధారణ జీవితాన్ని గడిపేలా ఈ చికిత్సా విధానం తోడ్పడుతుందని డాక్టర్ తపస్వి వివరించారు.ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ సీనియర్ మేనేజర్ పరమేష్ అసిస్టెంట్ మేనేజర్ బాలకృష్ణ పాల్గొన్నారు .

# నకిరేకల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**స్టేషన్ రికార్డుల పరిశీలన, నేర నియంత్రణ, మెరుగైన సేవలపై పలు సూచనలు**




**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** నల్గొండ జిల్లా నకిరేకల్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల స్థితి, స్టేషన్ నిర్వహణ, సీసీ కెమెరాల పనితీరు, సిబ్బంది హాజరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్‌లో నమోదైన కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించిన ఎస్పీ, పెండింగ్ కేసులను వేగంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా, చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నేర నియంత్రణలో భాగంగా రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లు, బెయిల్‌పై ఉన్న నేరస్థులపై నిరంతర నిఘా కొనసాగించాలని,అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై తరచూ వాహన తనిఖీలు, నాకాబందీలు నిర్వహించాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత పటిష్టం చేసి ప్రజల్లో భద్రతా భావన పెంపొందేలా పనిచేయాలని తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, ఆన్‌లైన్ మోసాలపై ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి, బాధితులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును సున్నితంగా స్వీకరించి, చట్టపరమైన చర్యలు వేగంగా చేపట్టాలని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది క్రమశిక్షణ, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించే విధానంపై, ఎస్పీ పవార్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. పోలీసు సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలంటే, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అనంతరం స్టేషన్ సిబ్బందితో సమావేశమైన ఎస్పీ, శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, బాధితులకు సత్వర న్యాయం అందించడం పోలీసుల ప్రధాన బాధ్యతని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచేలా, ప్రతి పోలీసు అధికారి నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.

# జూలై 18న 5 వేల మంది తో ఛలో హైదరాబాద్ కార్యక్రమం

- పటాన్‌చెరు నియోజకవర్గం నుండి 5 వేల మంది హాజరు కానున్నా యువత
- మోసాలకు చిరునామా కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి సర్కారు
- నిరుద్యోగ డిక్లరేషన్ అమలులో ఘోర వైఫల్యం చెందిన రేవంత్ రెడ్డి
- నిరుద్యోగులు నమ్మించి గొంతు కోసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎస్ఐఆర్ అంశంలో యువ కార్యకర్తలు
- అప్రమత్తంగా ఉండాలి
- యువ కార్యకర్తలకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దిశా నిర్దేశం



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 15:** ఈ నెల 18న హైదరాబాదులో నిర్వహించ తలపెట్టిన యువ సంగ్రామ సదస్సుకు పటాన్‌చెరు నియోజకవర్గం నుండి 5 వేల మంది యువత హాజరుకానునట్లు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల ముందు యువజన ప్రకటనలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు బిఆర్ఎస్ పార్టీ రేవంత్ సర్కారు పై ఈ సదస్సుతో వత్తిడి తేనున్నారు. ఇట్టి విషయాన్నీ బుధవారం ఉదయం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సదస్సు వివరాలను ఆయన వెల్లడించారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో సరూర్ నగర్ స్టేడియం వేదికగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పిస్తామంటూ నిరుద్యోగ డిక్లరేషన్ ప్రకటించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న నేటికి యువజన సంక్షేమంపై ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు. ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి, ఉద్యోగ ప్రకటనలు జారీ చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని ఆయన ఆరోపించారు. నిరుద్యోగ యువతను, రైతులను, మహిళలను కాంగ్రెస్ మోసం చేసిందని పేర్కొంటూ, ఈ యువజన సమావేశం ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచుతుందని ఆయన అన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్, నియామకాలలో జాప్యం చేయడం ద్వారా ప్రభుత్వం విద్యార్థులను, నిరుద్యోగ యువతను నమ్మించి గొంతు కోసిందని విమర్శించారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని మున్సిపాలిటీలు, డివిజన్లు, గ్రామాల నుండి ఐదు వేల మంది యువత సదస్సుకు హాజరు కాబోతుందని తెలిపారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

**లిసర్ పై అప్రమత్తంగా ఉండండి..**

**ప్రజలకు మరింతగా అవగాహన కల్పించండి..:లి**

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అంశంలో ప్రజలకు మరింత అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ఇప్పటి వరకు దరఖాస్తులు నింపని అర్హులైన ప్రతి ఓటర్ని కలిసి దరఖాస్తులు నింపేలా చైతన్యం తీసుకుని రావాలని కోరారు. ఎస్ఐఆర్ అంశంలో పటాన్‌చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలని విజ్ఞప్తి చేశారు. పటాన్‌చెరు అభివృద్ధికి ఓటు హక్కు అత్యంత కీలకమని తెలిపారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కూరెళ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు ప్రహరి గోడను నిర్మించాలి

- ఆత్మకూరు మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న పాఠశాలల ప్రహరీ గోడను పూర్తి చేయాలి
- సిపిఎం మండల కార్యదర్శి డిమాండ్ వేముల బిక్షం

**ఆత్మకూరు(ఎం),జూలై15/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రహరీ గోడను వెంటనే నిర్మించాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం డిమాండ్ చేశారు.బుధవారం రోజున మండల పరిధిలోని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలపై సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం మాట్లాడుతూ ఆత్మకూరు,కూరెళ్ల గ్రామాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు నేటికీ ప్రహరీ గోడను నిర్మించలేదని వెంటనే నిర్మించాలని కూరెళ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డైనింగ్ హాల్ ఉన్నది కానీ పూర్తి కాలేదు దానిని పూర్తి చేయాలి.ఉన్నత పాఠశాలలో వర్షం వస్తే నీరు బయటికి పోకుండా గ్రౌండ్లో నిలిచిపోతుంది.అందుకని గ్రౌండ్లో నుంచి నీరు బయటికి పోయేటట్టు మరమ్మతులు చేయాలి.కూరెళ్ళ పాఠశాలల్లో మరుగుదొడ్లు ఉన్న వాటికి డోర్లు లేవు.మంచినీటి సమస్య ఉన్నది.ఫిల్టర్ వాటర్ దానిని బాగు చేయాలి.అదేవిధంగా పాఠశాలలో సీసీ కెమెరా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరియు వెంటనే ప్రహరీ గోడ నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు.పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న నేటికీ యూనిఫామ్స్ ఇవ్వలేదని వెంటనే విద్యార్థులందరికీ యూనిఫామ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో రాత్రి సమయాల్లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని ప్రభుత్వం సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి స్కూళ్ల పరిరక్షణ కోసం తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రాసమల్ల సత్తయ్య, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, హనుమంతుల రమేష్, తుమ్మలగూడెం యాదయ్య, మరిపెల్లి మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం మాసాయిపేటలో వివిధ చట్టాల గురించి తెలియచేసిన పారాలీగల్ అడ్వకేట్లు



**ఆత్మకూరు(ఎం),జూలై15/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో బుధవారం రోజు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశానుసారం గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ సమావేశానికి అధ్యక్షునిగా వహించి సమావేశం జరిపించినారు.ఈ సమావేశంలో పార లీగల్ అడ్వకేట్లు రాజశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డిలు హాజరై చట్టాల గురించి టోల్ ఫ్రీ నెంబర్ 15100 తెలియజేస్తూ వివిధ చట్టాల గురించి ప్రజలకు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,ఉప సర్పంచ్, పంచాయతీ వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు,ఆశా వర్కర్లు, మరియు డాక్టర్ హాజరైనారు.అనంతరం భువనగిరి మున్సిపాలిటీ రాయిగిరి బస్ స్టాప్ వద్ద కరపత్రాలు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ యొక్క ఉద్దేశం బ్యానర్ తో చూపించారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ అడ్వకేట్లు రాజశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, పివిల్వి విజయలక్ష్మి, మూలాన, తదితరులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతంలో పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

- జూదం, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ఉక్కుపాదం
- ఆరుగురు నిందితుల అరెస్ట్.. ఏడుగురు పరారీ
- పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు ముమ్మరం

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో నాగారం గ్రామం ఆజాంనగర్ అటవీ ప్రాంతం మధ్య పేకాట నిర్వహిస్తున్న స్థావరంపై జిల్లా నేర పరిశోధన విభాగం పోలీసులు బుధవారం సాయంత్రం ఆకస్మికంగా దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.7,450 నగదు, రెండు ద్విచక్ర వాహనాలు, ఐదు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా పోలీసు అధికారి సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు జిల్లా నేర పరిశోధన విభాగం పోలీసు ఇన్స్పెక్టర్ రమేష్ ఆధ్వర్యంలో, విశ్వసనీయ సమాచారంతో ఈ దాడి చేపట్టారు. పోలీసులు చేరుకున్న విషయం గమనించిన మరో ఏడుగురు నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. అరెస్టు చేసిన నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న నగదు, వాహనాలు, మొబైల్ ఫోన్లను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం భూపాలపల్లి పట్టణ పోలీసు స్టేషన్ అధికారులకు అప్పగించారు. పరారీలో ఉన్న నిందితులను గుర్తించి పట్టుకునేందుకు ప్రత్యేక గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారి మాట్లాడుతూ, జిల్లాలో జూదం, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని హెచ్చరించారు. ఇటువంటి కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు లేదా వంద అత్యవసర సేవల సంఖ్యకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## ఎస్ఐఆర్ విజయవంతానికి రాజకీయ పార్టీల సహకారం అవసరం

**తప్పులులేని ఓటరు జాబితా తయారీకి సమన్వయంతో పనిచేద్దాం**

**సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 15:** జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, తప్పులులేని ఓటరు జాబితా రూపొందించేందుకు గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండుతో కలిసి గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని వివరించి, రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించారు. జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 100 శాతం పూర్తయిందని, ఇప్పటివరకు సగటున 55 శాతం ఫారాల డిజిటైజేషన్ పూర్తైందని కలెక్టర్ తెలిపారు. నియోజకవర్గాల వారీగా నారాయణఖేడ్‌లో 73 శాతం, ఆందోల్‌లో 65 శాతం, జహీరాబాద్‌లో 61 శాతం, సంగారెడ్డిలో 54 శాతం, పటాన్‌చెరులో 35 శాతం డిజిటైజేషన్ పూర్తయిందన్నారు. నిర్ణీత గడువులోగా ప్రక్రియ పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని చెప్పారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లాలో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బూత్ లెవల్ ఏజెంట్లను చైతన్యపరిచి, బీఎల్‌వోలకు పూర్తి సహకారం అందించేలా రాజకీయ పార్టీలు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన ఏర్పడిందని, అధికారులు నిబద్ధతతో పనిచేస్తున్నారని పేర్కొంటూ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, ఆర్డీఓ రాజేందర్, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా నర్రాముల రామలింగయ్య యాదవ్



**ఆత్మకూరు(ఎం),జూలై15/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పుల్లాయగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ నర్రాముల రామలింగయ్య యాదవ్ ని భారతీయ జనతా పార్టీ (బీజేపీ)జిల్లా కార్యవర్గ సభ్యుడిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్నూరి అశోక్ గౌడ్ నియమించారు.పార్టీ అభివృద్ధికి గ్రామ స్థాయి నుంచి నిరంతరం కృషి చేస్తున్న రామలింగయ్యకు ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నర్రాముల రామలింగయ్య యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్, జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డితో పాటు పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు మరింత కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఆయన నియామకంపై మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

## కార్మిక వర్గ హక్కులను కాలరాస్తున్న మోడీ రేవంత్ రెడ్డి:సిఐటియు

**ఆత్మకూరు(ఎం),జూలై15/క్రైమ్ మిర్రర్:** కార్మిక హక్కులను దేశ ప్రధాని మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు కాలరాస్తున్నారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దాసరి పాండు సహాయ కార్యదర్శి పైల గణపతి రెడ్డిని అన్నారు. బుధవారం రోజు సిఐటియు ఆధ్వర్యంలో ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో వైవిఆర్ ఫంక్షన్ హాల్లో మండల స్థాయి జనరల్ బాడీ సమావేశం నోముల స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులను పూర్తిగా విస్మరిస్తూ కార్మిక వర్గాన్ని ఎలాంటి చట్టాలు లేకుండా శ్రమను దోచుకుంటుందని అనేక పోరాటాలు చేసి కార్మిక చట్టాలను కార్మిక వర్గం సాధించుకున్నదని బ్రిటిష్ వారి కాలం నుండి అనేక హక్కులు ఉన్నాయని నేడు బిజెపి అధికారంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత కార్మిక చట్టాలను లేకుండా చేస్తూ కార్మిక వర్గాన్ని అనిచివేస్తూ.. ఏళ్ల తరబడిగా అనేక రంగాల్లో ఉద్యోగ కార్మికులు పనిచేస్తున్నారని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా కనీస వేతనం చెల్లించడం లేదని పని వేళలు కూడా ఆడ మగ తేడా లేకుండా రాత్రి వేళల్లో కూడా పని చేయించడం సరికాదని ఈఎస్ఐ పీఎఫ్ ఇన్సూరెన్స్ లాంటి సౌకర్యాలు ఉద్యోగ భద్రత లేకుండా ఉన్నదని దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు పెట్టుబడిదారీ కార్పోరేట్ శక్తులకు అనుకూలమైన విధానాలు తీసుకొస్తూ ఏజెన్సీల పేరుతో కాంటాక్టుల పేరుతో కార్మికుల శ్రమను



వారికి దోచిపెడుతుందని గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులు కనీస వేతనం లేక పెరుగుతున్న ధరలకు అనుకూలంగా లేక ఇబ్బందులు పడుతున్నారని మల్టీపర్పస్ విధానం రద్దుచేసి కార్మికులకు అందరికీ సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని లేనిపక్షంలో దేశవ్యాప్తంగా కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసం మోడీ దేశ పరిపాలన నుండి తప్పుకోవాలని కార్మిక వర్గం పోరాటాల్లోకి కార్మిక వర్గం పాల్గొనాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వేముల భిక్షం,రైతు సంఘం నాయకులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ కూరెల్ల కిష్టయ్య, నాయకులు రాగడి శీను, సుదగాని రమేష్, కూరెల్ల సైదులు, వీడి యాదయ్య,కళల లక్ష్మయ్య, కవిత, సంధ్య, పద్మ, ఉప్పలమ్మ, ఎల్లమ్మ, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

## నేర నియంత్రణకు తెల్లవారుజామున విస్తృత తనిఖీలు

**నెంబర్ ప్లేట్ లేని 11 ద్విచక్ర వాహనాలు, సరైన పత్రాలు లేని 27 వాహనాలు సీజ్**

**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** జిల్లాలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, అనుమానాస్పద వ్యక్తులు వాహనాలపై, నిఘా పెంచేందుకు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ పట్టణంలో బుధవారం, తెల్లవారుజామున విస్తృత వాహన తనిఖీలు నిర్వహించారు. మిర్యాలగూడ ఇంచార్జ్ డీఎస్పీ రవి పర్యవేక్షణలో, వన్ టౌన్ సీఐ నాగభూషణ్, టూటౌన్ సీఐ సోమ నర్సయ్య, రూరల్ సీఐ పిఎన్డి ప్రసాద్, ముగ్గురు సీఐల ఆధ్వర్యంలో 8 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పట్టణంలోని ప్రధాన కూడళ్లు, జాతీయ రహదారి మార్గాలు, ప్రవేశ-నిష్క్రమణ ప్రాంతాలు, రద్దీ కూడళ్లు అనుమానాస్పద ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో వాహనాల రిజిస్ట్రేషన్, నెంబర్ ప్లేట్లు, డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్స్, ఇతర సంబంధిత పత్రాలను పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా సంచరిస్తున్న నంబర్ ప్లేట్లు లేని 11 ద్విచక్ర వాహనాలు, సరైన పత్రాలు లేని 27 వాహనాలు సహా మొత్తం 38 వాహనాలను సీజ్ చేశారు. సంబంధిత వాహన యజమానులపై మోటారు వాహనాల చట్టం ప్రకారం, కేసులు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టారు. అదే విధంగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను ప్రశ్నించి వారి



వివరాలను సేకరించారు. రాత్రి వేళల్లో నేరాలకు పాల్పడే అవకాశం ఉన్న వ్యక్తుల కదలికలపై, ప్రత్యేక నిఘా ఉంచడంతో పాటు పాత నేరస్థుల కార్యకలాపాలపై కూడా పోలీసులు ఆరా తీశారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవి మాట్లాడుతూ..నేర నియంత్రణ, ప్రజల భద్రత శాంతి భద్రతల పరిరక్షణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. చట్టాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా సరైన నెంబర్ ప్లేట్, రిజిస్ట్రేషన్, బీమా, డ్రైవింగ్ లైసెన్స్ తదితర పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. మిర్యాలగూడ పట్టణంలో నేర నియంత్రణ లక్ష్యంగా, ఇలాంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయని డీఎస్పీ స్పష్టం చేశారు. ప్రజలు పోలీసులకు సహకరించి అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై వెంటనే సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా టీఆర్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి నాయక్ జన్మదిన వేడుకలు

**పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్, గడ్డం సుధాకర్, నవాజ్**

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 15:** తెలంగాణ రాజ్యాధికార పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రవి నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకుని పార్టీ నాయకులు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తూ, పార్టీ బలోపేతానికి విశేష సేవలు అందిస్తున్న రవి నాయక్ మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా భగవంతుడు రవి నాయక్‌కు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యం, దీర్ఘాయుష్షు ప్రసాదించి, ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించేలా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం సుధాకర్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు నవాజ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రవి, నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షులు రవి రాథోడ్, పార్టీ నాయకుడు జగన్ తదితరులు పాల్గొని రవి నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# సరూర్‌నగర్‌లో బీఆర్ఎస్ 'యువ సంగ్రామ సభ' ఏర్పాట్లకు శ్రీకారం

- జూలై 18 సభను విజయవంతం చేయాలని బి ఆర్ ఎస్ నేతల పిలుపు

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, ఎల్బీనగర్ , జూలై 15 :** నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, జూలై 18న సరూర్‌నగర్ స్టేడియంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "యువ సంగ్రామ సభ" ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. సభా వేదిక నిర్మాణ పనులకు పార్టీ నేతలు కొబ్బరికాయ కొట్టి శుభారంభం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, బండారు లక్ష్మారెడ్డి, ముఠా గోపాల్, శంబీపూర్ రాజు, రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ చైర్మన్లు, పార్టీ ముఖ్య నాయకులు సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. సభా వేదిక నిర్మాణం, పార్కింగ్, ప్రజల రాకపోకలు, భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి, సంబంధిత కమిటీలకు పలు సూచనలు చేశారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలును డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న "యువ సంగ్రామ సభ"ను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నిరుద్యోగ యువత సమస్యలను ప్రభుత్వ దృష్టికి బలంగా తీసుకెళ్లే వేదికగా ఈ సభ నిలుస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలపై గళమెత్తిన టీడబ్ల్యూజేఎఫ్..!!






- మాసాబ్ ట్యాంక్ సమాచార్ భవన్ ఎదుట వందలాది జర్నలిస్టుల భారీ ధర్నా
- అక్రిడిటేషన్ కార్డుల జారీలో వివక్షపై ఫెడరేషన్ తీవ్ర ఆగ్రహం
- అక్రిడిటేషన్ కమిటీల్లో పారదర్శకత తీసుకురావాలని డిమాండ్
- సమస్యల పరిష్కారంలో మరింత జాప్యం జరిగితే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరిక

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** తెలంగాణలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను ఇకపై నిర్లక్ష్యం చేయవద్దని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టమైన హెచ్చరిక జారీ చేసింది. పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం హైదరాబాద్ మసాబ్ ట్యాంక్‌లోని సమాచార్ భవన్ ఎదుట భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది. రాష్ట్రం నలుమూలల నుంచి వందలాది మంది జర్నలిస్టులు తరలివచ్చి ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలతో ప్రభుత్వ దృష్టిని ఆకర్షించారు. పాత్రికేయుల సంక్షేమానికి సంబంధించిన హామీలను అమలు చేయాలని, ఆలస్యం ఇక సహించబోమని స్పష్టం చేశారు.

**సంక్షేమ హామీలు వెంటనే అమలు చేయాలి..**

జర్నలిస్టులకు ఫ్యూచర్ సిటీలో ఇండ్ల స్థలాలు కేటాయించడం, ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో హెల్త్ కార్డులు మంజూరు చేయడం, ఉచిత ఆర్టీసీ బస్సు, మెట్రో రైలు పాసులు అందించడం వంటి హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఫెడరేషన్ డిమాండ్ చేసింది. అలాగే రైల్వే పాసుల పునరుద్ధరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని, ప్రధానమంత్రికి ముఖ్యమంత్రి లేఖ రాయాలని కోరింది.

**అక్రిడిటేషన్‌లలో వివక్షపై తీవ్ర ఆగ్రహం..**

మీడియా అకాడమీ ఆధ్వర్యంలో అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియలో పక్షపాతం చోటుచేసుకుంటోందని ఫెడరేషన్ నాయకులు ఆరోపించారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందేలా పారదర్శక విధానం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీల్లో అనధికారిక నియామకాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**యూనియన్ల పేరుతో రాజకీయాలు వద్దు..**

జర్నలిస్టులను యూనియన్ల పేరుతో విభజించే ప్రయత్నాలు మానుకోవాలని, మీడియా అకాడమీ అందరి జర్నలిస్టులకు సమానంగా సేవలందించే సంస్థగా వ్యవహరించాలని ఫెడరేషన్ సూచించింది. శిక్షణా కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి వివక్షకు తావు లేకుండా చూడాలని కోరింది.

**ఫెడరేషన్ నేతల హెచ్చరిక..!!**

ధర్నాకు అధ్యక్షత వహించిన రాష్ట్ర యాక్టింగ్ ప్రెసిడెంట్ పి. రాంచందర్, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఉపాధ్యక్షులు ఎల్గోయి ప్రభాకర్, తాటికొండ కృష్ణ, బి. రాజశేఖర్ కూడా ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకుని హామీల అమలుకు చర్యలు తీసుకోవాలని కోరారు. డెస్క్ జర్నలిస్టులకు కూడా పూర్తి స్థాయిలో అక్రిడిటేషన్లు ఇవ్వాలని డీజేఎఫ్‌టీ ప్రధాన కార్యదర్శి మస్తాన్ డిమాండ్ చేశారు.

**రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సంఘీభావం**

ఈ నిరసనలో జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, రంగారెడ్డి, మేడ్చల్, సూర్యాపేట, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల, వనపర్తి తదితర జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు, ఫెడరేషన్ నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. సమస్యల పరిష్కారం వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి


- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఉన్న పేరు ప్రఖ్యాతలు చూసి ఓర్వలేకనే....
- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య
- కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి



**చౌటుప్పల్,జూలై 15, క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని వలిగొండ రోడ్డులో చేసిన ధర్నాను ఉద్దేశించి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై చేసిన నిరపరాధమైన ఆరోపణలు మానుకోవాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. బుధవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ..ఎమ్మెల్యే కొమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి కోసం ఏనాడు ఆరాట పడలేదన్నారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని రాష్ట్ర ప్రజలు, నాయకులు, కార్యకర్తలు కోరుకుంటున్నారని తెలిపారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి వస్తే రాష్ట్రంతో పాటు,మునుగోడు నియోజకవర్గం కూడా అభివృద్ధి పథంలో ముందుంటుందని తెలిపారు. రాష్ట్రంలో రాజగోపాల్ రెడ్డికి ఉన్న పేరు ప్రఖ్యాతలు చూసి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అసలు నీకు మునుగోడు బీఆర్ఎస్ ఇన్చార్జి పదవి ఉంటుందా ఉండదా మొదట అది తెలుసుకోవాలని అన్నారు. వలిగొండ రోడ్డులోని కాల్వర్టు విషయానికి వస్తే తమరు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఏమి చేసినారని ప్రశ్నించారు. వరద కాలువలు అడ్డుపెట్టుకొని ఎమ్మెల్యే పై నిరపరాధమైన ఆరోపణలు చేస్తే మునుగోడు ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోరని తెలిపారు. ఇకనైనా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని, బాధ్యత గల ప్రతిపక్ష మాజీ ఎమ్మెల్యేగా సలహాలు, సూచనలు ఇస్తే మంచిదని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి..

- భార్య ఫిర్యాదుతో కేసు నమోదు



**క్రైమ్ మిర్రర్, మాడుగులపల్లి ప్రతినిధి:** నల్లగొండ జిల్లా మాడుగులపల్లి మండల పరిధిలోని కుక్కడం గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన విషాదాన్ని నింపింది. పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారంగా... అవంతిపురం గ్రామానికి చెందిన లిచామర్తి ఉపేంద్ర చారి కొత్తగూడెం గ్రామంలోని శ్రీ బాలాజీ వేర్‌హౌసింగ్ అండ్ లాజిస్టిక్స్ గోదాంలో విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం (14-07-2026) రాత్రి సుమారు 8:00 గంటల సమయంలోలి విధులు ముగించుకుని ఇంటికి బయలుదేరాడు. ఈ క్రమంలో కుక్కడం గ్రామ శివారులోని ఈద్గా సమీపంలో తన ముందుగా వెళ్తున్న మరో ద్విచక్ర వాహనాన్ని ఓవర్‌టేక్ చేయడానికి ప్రయత్నించగా, బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న సిమెంట్ దిమ్మెలను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఉపేంద్ర చారికి తీవ్ర గాయాలయ్యాయి.మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు లిమాడుగులపల్లి ఎస్సై ఎస్. కృష్ణయ్యలి తెలిపారు.